రేకుర్తిలో ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్న జాతర కమిటీ చైర్మన్

మానకొండూర్ రూరల్ : బంగారంతో అమ్మవార్ల సన్నిధికి వస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

హుజూరాబాద్‌టౌన్ :సమ్మక్కను గద్దెపైకి తీసుకొస్తున్న కోయపూజారులు

చొప్పదండి : మండల కేంద్రంలో..

సమ్మక్క వేడుకల్లో పాల్గొన్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి, విద్యార్థులు

కొలువుదీరిన వనదేవతలు

- భక్తులతో కిక్కిరిసిన జాతర ప్రదేశాలు
- అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి పొన్నం, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు

కరీంనగర్‌లోని రేకుర్తిలో అమ్మవార్ల దర్శనానికి బారులు తీరిన భక్తులు

కమాన్‌చౌరస్తా/శంకరపట్నం/కరీంనగర్ రూరల్/తిమ్మాపూర్, వీణవంక/సైదాపూర్/ ఇల్లందకుంట/ హుజూరా బాద్ టౌన్/ మానకొండూర్ రూరల్ / చొప్పదండి, ఫిబ్రవరి 22: వనదేవతల జాతరలో భాగంగా గురువారం కోయ పూజారులు సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, రేకుర్తిలో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణా గౌడ్, రాజశేఖర్, జాతర కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, ఈవో మారుతి ఆధ్వర్యంలో కోయపూజారులు డప్పు చప్పుళ్లతో గుట్టపై ఉన్న సమ్మక్కను తీసుకువచ్చారు. ఈ క్రమంలో భక్తులు ఎదుర్కోళ్లు, పొర్లు దండాలు సమర్పించారు. ఉదయం సారలమ్మను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులు శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, అంజన్‌కుమార్ దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి పొన్నం మాట్లాడూతూ, జాతరలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సమ్మక్క-సారలమ్మల దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కాగా, సాయంత్రం సమ్మక్కను గద్దెకు తీసుకువస్తున్న సమయంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమళ్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, తదితరులు హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెలు పచ్చగా ఉండి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. రాత్రి వరకు సుమారు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రేకుర్తిలో సమ్మక్క జాతర వద్ద పోలీసులు, సాన్వి, తేజస్, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ వలంటీర్లు బందోబస్తు నిర్వహించారు. సమ్మక్క గద్దె వద్దకు వస్తున్న క్రమంలో సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో రోప్ బృందం ముందు రాగా, కోయ పూజారులు అమ్మవారిని తీసుకువచ్చారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో విద్యాసంస్థల ఆధ్యర్యంలో సమ్మక్క-సారలమ్మ జాతర ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. వేడుకల్లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చింతకుంటలో గద్దెల వద్ద ఈవో అనిల్, ఎంపీటీసీ తిరుపతి నాయక్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, నిర్వాహకుడు తిరుపతి భక్తులకు ఏర్పాట్లు చేశారు. శంకరపట్నం మండలం కేశవపట్నం, గద్దపాక, ఆముదాలపల్లి గ్రామాల్లో మేడారం కోయ పూజారుల ఆధ్వర్యంలో స్థానిక పూజారులు గొడిశాల ఎల్లయ్య, జనగాం తిరుపతి, కొత్తపెల్లి రాజయ్య, జాతర కమిటీ సభ్యులు సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కేశవపట్నంలో సంజీవని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్, ఇరుకుల్ల, హౌసింగ్‌బోర్డు కాలనీలో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ, నల్లగొండ, కొత్తపల్లి, వచ్చునూరు గ్రామాల్లో భక్తులకు అధికారులు, జాతర కమిటీ నిర్వాహకులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వీణవంక మండల కేంద్రంతోపాటు చల్లూరు, పోతిరెడ్డిపల్లి, కోర్కళ్ గ్రామాల్లో కోయ పూజారులు సమ్మక్క తల్లిని వనం నుంచి గద్దెపై ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, యస్‌టీవీ సీఈవో పాడి ఉదయ్‌నందన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లి, జాగీర్‌పల్లి-సైదాపూర్ గ్రామాల్లో సమ్మక్కసారలమ్మను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని పూజలు నిర్వహించారు. సైదాపూర్‌లో మంత్రి ఎత్తు బంగారం ఇచ్చారు. వెన్నంపల్లిలోని మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హుజూరాబాద్ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద గద్దెపైకి కోయ పూజారులు సమ్మక్కను తీసుకొని ప్రతిష్ఠించారు.జాతరలో సేవలందిస్తున్న వలంటీర్లకు ఉత్సవ కమిటీ టీ షర్టులు, విజిల్స్‌ను టౌన్ సీఐ బొల్లం రమేశ్ చేతుల మీదుగా అందజేశారు. మానకొండూర్ మండలం కొండపల్కల, వేగురుపల్లి గ్రామాల్లో వనదేవతలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపల్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నాగిశెట్టి రాజయ్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే ఎత్తు బంగారం అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. అలాగే, దేవంపల్లి, లింగాపూర్‌లో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. చొప్పదండితోపాటు ఆర్నకొండ, రాగంపేట, గుమ్లాపూర్ గ్రామాల్లో కోయ పూజారులు సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు.

రేకుర్తిలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

రేకుర్తిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

రేకుర్తి జాతర ప్రాంగణంలో భోజనం చేస్తున్న భక్తులు

తల్లులకు ఎత్తు బంగారం ఇస్తున్న తల్లీబిడ్డలు

సైదాపూర్: వెన్నంపల్లిలో సారలమ్మకు మొక్కుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ రూరల్: హౌసింగ్‌బోర్డుకాలనీలో సమ్మక్కను గద్దె పైకి తీసుకువస్తున్న కోయ పూజారులు

శంకరపట్నం: మండల కేంద్రంలో..

వీణవంక: సమ్మక్కను గద్దెకు తీసుకెళ్తున్న ప్రజలతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

NAME CHANGE

★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317472

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బాధిత కుటుంబానికి పరామర్శ

గన్నేరువరం, ఫిబ్రవరి 22: ఖాసీంపేట గ్రామానికి చెందిన దర్శనాల చొక్క య్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్న, నాయకులు ఉన్నారు.

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన ఉద్యోగులు

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అసోసియేషన్ సభ్యులు

కార్పొరేషన్, ఫిబ్రవరి 22: నగరంలోని కార్యాలయంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్‌ను హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి నగేష్‌గౌడ్, సభ్యులు యుగంధర్, కుమారస్వామి, రవీందర్, కమలాకర్, సుమలత, రజిత, మమత మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వినోద్‌కుమార్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు

కార్పొరేషన్, ఫిబ్రవరి 22: మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ నాయకుడు గుండుపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు. నగరంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత వినోద్‌కుమార్‌కే దక్కుతుందన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి అనేక నిధులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లపై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కలర్ సత్తన్న, కెమసారం తిరుపతి, పున్నం అనిల్ గౌడ్, తుల భాస్కర్‌రావు, పూదరి రాజేశ్వరి, నార్ల అశోక్, శ్రీరాముల రమేశ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సాంకేతిక రంగాల్లో రాణించాలి

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 22: సాంకేతిక రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని జ్యోతిష్మతి అటానమస్ కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు పేర్కొన్నారు. కళాశాలలో ఐసీటీ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో 21 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సాగర్‌రావు మాట్లాడుతూ, మైక్రోసాఫ్ట్ అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా దాదాపు 35 ప్రోగ్రామ్స్‌పై విద్యార్థులకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డా. కేఎస్ రావు, అకాడమిక్ ఆడిట్ డీన్ డా. పీకే వైశాలి, ఆయా విభాగాల అధిపతులు డా. సంపత్ రావు, డా. జగదీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 22: నగర శివారులోని ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో బంధన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. 15 మంది విద్యార్థులు ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర సింగ్, సిబ్బంది రాధాకృష్ణ, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గేడ్ సింగిల్ విండో సమావేశం

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 22: మండలంలోని దుర్గేడ్ సింగిల్ విండో కార్యాలయంలో గురువారం పాలక వర్గ సభ్యులతో సహకార అధికారి జమున రాణి సమావేశం నిర్వహించారు. కాగా, ఈనెల 27న చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి సుమిత తెలిపారు. బొమ్మకల్‌కు చెందిన గోలి నరేశ్ సంఘంలో రుణం తీసుకొని వరికోత యంత్రం కొనుగోలు చేయగా, పాలకవర్గ సభ్యులు తాళం చెవి అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సీవో వేణు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగట్టు ఆలయ అభివృద్ధికి కృషి

- మత్స్యగిరీంద్రుడికి మంత్రి పొన్నం, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పూజలు

శంకరపట్నం, ఫిబ్రవరి 22: మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గురువారం ఆయన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు. మత్స్యగిరీంద్రస్వామిని దర్శించుకొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని వెల్లడించారు.

ఎత్తు బంగారం ఇచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

కేశవపట్నం, ఆముదాలపల్లి సమ్మక్క జాతరలో గద్దెల వద్దకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెళ్లి అమ్మ వార్లను దర్శించుకున్నారు. వన దేవతలకు ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, జీ తిరుపతి, హిసాముద్దీన్, బీ తిరుపతి, చంద్రమౌళి, బసవయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరీంద్రస్వామిని దర్శించుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి

బాధిత కుటుంబానికి మిత్రుల సాయం

వీణవంక, ఫిబ్రవరి 22 : తోటి స్నేహితుడు మృతి చెందగా మిత్రులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. మండలంలోని శ్రీరాములపేటకు చెందిన కోల సంతోష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా, అతనితో కలిసి 2010 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు కలిసి గురువారం అతని కుటుంబాన్ని పరామర్శించి, రూ.41వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఇక్కడ మిత్రులు సంతోష్ సదానందం, మారుతి, శంకర్, రఘు, కుమార్, ప్రసాద్, సుధాకర్, రాము,భాస్కర్,మధు ఉన్నారు.

భూ ఆక్రమణ కేసులో మరొకరి అరెస్టు

రాంనగర్, ఫిబ్రవరి 22: భూఆక్రమణ కేసులో మరో నిందితున్ని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే నందెల్లి మహిపాల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు మరో నిందితుడు గంగాధర కనకయ్యను గురువారం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు. ఎర్రం కనకారెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9మందిపై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నందెల్లి మహిపాల్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా, ఈ కేసులో మరో నిందితుడు కనకయ్యను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

భూమి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన ముగ్గురి అరెస్ట్

తిమ్మాపూర్, ఫిబ్రవరి 22: ఒకే స్థలాన్ని ఇద్దరి పేరిట రిజిస్ట్రేషన్ చేసిన ముగ్గురిని ఎల్ఎండీ పోలీసులు గురువారం రాత్రి అరెస్టు చేశారు. ఎస్ఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో 600 గజాల స్థలాన్ని జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌కు చెందిన రంగు వెంకటాచారి 2012లో మధ్యవర్తి ద్వారా కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో గతేడాది తాను కొనుగోలు చేసిన భూమిని చదును చేస్తుండగా మరో వ్యక్తి వచ్చి ఈ భూమి తనదని రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించాడు. ఒకే స్థలాన్ని ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిన శ్రీరామోజు శ్రీనివాస్, నజీర్ అహ్మద్, మహ్మద్ సిరాజుద్దీన్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు వెంకటాచారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. విచారణ జరిపి గురువారం ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శుభశ్రీకి జాతీయ కీర్తి

- శాస్త్రీయ ఆవిష్కరణకు రూ.5 లక్షల పురస్కారం
- దేశవ్యాప్త ప్రాజెక్టుల ప్రదర్శనలో ప్రతిభ చాటిన పారమిత విద్యార్థిని

శుభశ్రీని అభినందిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 22 : కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు తన శాస్త్రీయ ఆవిష్కరణతో జాతీయ స్థాయిలో కీర్తి సాధించింది. దేశవ్యాప్త ప్రాజెక్టుల ప్రదర్శనలో వీవో ఇగ్నైట్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అవార్డు-2023 సాధించింది. ఎన్‌సీఈఆర్‌టీ, సీఐఈటీ, ఐ-హబ్ దివ్య సంపర్క్ ఇన్నోవేషన్ సెంటర్, ఐఐటీ రూర్కీ ఉత్తరాఖండ్ సహకారంతో ఈనెల 10న న్యూఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో జరిగిన వీవో ఇగ్నైట్ టెక్నాలజీఅండ్ ఇన్నోవేషన్ అవార్డ్స్ గ్రాండ్ ఫినాలేలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ నమిత గుప్తా (సైన్స్ & టెక్నాలజీ విభాగం, భారత ప్రభుత్వం) చేతుల మీదుగా ఈ అవార్డును శుభశ్రీ అందుకున్నది. ఈ అవార్డులో భాగంగా ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.5 లక్షల నగదు ఇచ్చారని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు తెలిపారు. దేశవ్యాప్తంగా 20 వేల మంది విద్యార్థులు వారి ప్రాజెక్ట్‌లతో పాల్గొనగా రెండో దశకు 200 ఉత్తమ ప్రాజెక్ట్‌లు ఎంపిక చేశారు. వీటి నుంచి 25 ఉత్తమ ప్రాజెక్ట్‌లు మూడో దశకు ఎంపిక చేయగా, అందులో 10 ఉత్తమ ప్రాజెక్ట్‌లను వీవో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు గ్రాండ్ ఫినాలేకు ఎంపిక చేశారు. గ్రాండ్ ఫినాలేలో ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, దేశంలోని గొప్ప సంస్థలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు న్యాయనిర్ణేతలుగా పాల్గొని ప్రాజెక్ట్‌లను నిశితంగా అంచనా వేసి ఉత్తమ 5 ప్రాజెక్టులను జాతీయస్థాయి విజేతలుగా ప్రకటించి బహుమతులను ప్రదానం చేశారు. శుభశ్రీ తన గైడ్ టీచర్ లలిత్‌మోహన్ సాహు ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన, మల్టీ ఫంక్షనల్, తక్కువ ధరలో పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసింది. శుభశ్రీ రూపొందించిన యంత్రం నూర్పిడి, ధాన్యాన్ని వేరు చేయడం, గడ్డిని కత్తిరించడం, వినోయింగ్, బ్యాగ్ కుట్టడం వంటి నాలుగు వేర్వేరు కార్యకలాపాలతో సమర్థవంతంగా పని చేస్తుంది. ఈ మోడల్ సౌర శక్తితో పనిచేస్తుంది. తద్వారా అధిక విద్యుత్ వినియోగం, భారీ వ్యయం, యూనిట్ పనితీరు వంటి అంశాలను తొలగిస్తుంది.

కలెక్టర్ అభినందన

శుభశ్రీని కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఈవో జనార్దన్‌రావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు అభినందించారు. పారమిత డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ వు, వినోద్‌రావు, రాకేశ్, వీఎంఎం ప్రసాద్, హన్మంతరావు, హెచ్ ఎంలు రితేశ్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 22: ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా మెంటర్స్, క్యాంపస్ అంబాసిడర్లకు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం క్విజ్ పోటీలతో పాటు పలు అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, మెప్మా పీడీ రవీందర్, మైనింగ్ ఏడీ రామాచారి, ఎన్‌వైకే కోఆర్డినేటర్ రాంబాబు, ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 22: జిల్లా బెస్త (గంగపుత్ర) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మానేరు జలాశయంలో గంగామాత కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మరాజు, అర్చకుడు లక్ష్మీనారాయణ తెలిపారు. నగరంలోని ప్రెస్ భవనంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. నగరంలోని బెస్త కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యవర్గం ఎన్నిక

చిగురుమామిడి, ఫిబ్రవరి 22: రేకొండలో పురుషుల పొదుపు సంఘం కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెంచల దిలీప్, ఉపాధ్యక్షుడిగా పెండ్యాల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా గొడిశాల శ్రీనివాస్, పీరల్ల తిరుపతి, నీల భూమయ్య, పిక్కాల అంజయ్య, రవీంద్రా చారి, పందిపల్లి తిరుపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, ఈశ్వర్, మొండయ్య, సభ్యులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కార్పొరేషన్, ఫిబ్రవరి 22: కరీంనగర్‌లోని ఆదర్శనగర్‌లో అగ్ని ప్రమాద బాధితులకు ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కర్రె పావని, రవి, సాయిళ్ల శ్రీను, మేకల దేవిక, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో పరిశోధన కేంద్రం సందర్శన

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 22: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లోని ఇస్రో పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. కళాశాల ప్రధాన కార్యదర్శి డా. శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 22: పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అధికారులకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల్లో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. డీఆర్డీవో శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో మహేశ్వర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆలోచన దినోత్సవం

కొత్తపల్లి,